విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 2 | volume: 1 , Issue: 2 | బుధవారం 30.07.2025 పేజీలు : 8 వెల : 3.00

## పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్



**-హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం..**
**- మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...**
**- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి...**

హైదరాబాద్: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్‌ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు.నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

మిగితా 2లో...

# దేశ ప్రజలను రక్షించడం
# మా బాధ్యత



- సైనికులకు నా సెల్యూట్...
- దేశ ప్రజలను రక్షించడం మా బాధ్యత...
- లక్ష్యాలను సాధించాం...
- అందుకే యుద్ధం ఆపాం...
- సిందూర్‌పై చర్చ సందర్భంగా రాజ్‌నాథ్ స్పష్టం...

లోక్‌సభ లో 'ఆపరేషన్ సిందూర్'పై ప్రభుత్వం చర్చ ప్రారంభించింది. పలుమార్లు వాయిదాల అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. సభ ప్రారంభం కాగానే సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ భారత సైన్యం సత్తాకు నిదర్శనమిన రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఆత్మరక్షణ కోసమే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్ భారత సైన్యం సత్తాకు నిదర్శనం. భారత సైనికులకు నా సెల్యూట్. దేశ ప్రజలను రక్షించడం మా బాధ్యత. పాక్ పౌరులకు నష్టం కలగకుండా దాడులు చేశాం. 22 నిమిషాల్లో ఆపరేషన్‌ను పూర్తి చేశాం. 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. పహల్గాం ఉగ్రదాడిలో అమాయకులు బలయ్యారు. ఆత్మరక్షణమే కోసమే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. ఈ ఆపరేషన్‌తో అద్భుతమైన ఫలితాలను సాధించాం. ఉగ్రవాదులను అంతం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం' అని రక్షణ మంత్రి తెలిపారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికులకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.


## సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట





తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధించ అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి.అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయిదా వేశారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం



- మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు...

హైదరాబాద్: మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 18 ఏండ్ల తర్వాత

## నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత



నల్లగొండ : నాగార్జున సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తూ, మరోవైపు ఫొటోలకు ఫోజులిస్తూ ఎంజాయ్ చేశారు. ఇవాళ ఉదయం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట 14 గేట్లను తెరిచారు. సాయంత్రం నాటికి మొత్తం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. గేట్లను ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



రాజన్న సిరిసిల్ల : 20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ పేర్కొన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## మా ఆర్థిక వ్యవస్థను ఆపేయమంటారా..!



బ్రిటిష్ రేడియో స్టేషన్ టైమ్స్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో భారతదేశాన్ని ప్రశ్నిస్తున్న అనేక యూరోపియన్ దేశాలు వాళ్ల అవసరాల కోసం ఆ దేశాల నుంచే ఇంధనం, ఇతర వనరులు కొనుగోలు చేస్తున్నాయని గుర్తుచేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా నుంచి ఇతర దేశాలు ఇంధనం కొనుగోలు చేయవద్దని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

# దొంగలుగా మారిన ప్రేమజంట...

- ఈ చోరీల్లో ఓ ప్రేమ దొరకడం సంచలనంగా మారింది...
- 250 గ్రాములు బంగారంతో పాటు నగదును దోచుకెళ్ళారు...
- పోలీసులు కూడా కుక్క పిల్లలే అని లైట్ తీసుకున్నారు...
- ఈ దొంగలిద్దరూ కలిసి బెజవాడలో చేసిన వరుసదొంగతనాలు కలకలం రేపుతున్నాయి...



మిగితా 2లో...

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు...



**చిన్న శంకరంపేట జూలై 29(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయం వద్ద మహిళలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పెద్ద ఎత్తున తరలివచ్చి నాగ దేవత పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం దుర్గామాతలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, శ్రావణమాసంలో వచ్చే పంచమి నాగుల పంచమి అని ఈ సందర్భంగా నాగదేవత పుట్టలో పాలు పోసి పుట్ట బంగారం తీసుకువచ్చి పాలలో కలిపి ఆడపడుచులు తమ తల్లి తండ్రి తో పాటు అన్న తమ్ములకు కళ్ళు కడగడం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది, నాగ పంచమి రోజు పుట్టలో పాలుపోసి నాగదేవతకు పూజలు చేస్తే సంవత్సరం పొడవున ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాగ దేవత కాపాడుతుందనేది మహిళల నమ్మకం, పూజారి సంగమేశ్వర్ మాట్లాడుతూ శ్రావణమాసం శుద్ధ పంచమి నాగపంచమి అని అంటారని నాగపంచమి రోజున పుట్టలో పాలు పోస్తారని ఈరోజు నాగదేవతను పూజిస్తే సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా అన్ని సవ్యంగా నెరవేరుతాయి అనేది భక్తులు నమ్మకమని ఆయన తెలిపారు, కార్తీక మాసంలో వచ్చే చవితి నాగుల చవితి అని ఆ రోజు కూడా భక్తులు నాగదేవతకు పాలు పోసి పూజిస్తారని ఆయన అన్నారు, నాగుల పంచమి సందర్భంగా మహిళలు ఉదయం నుండే చిన్న పెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలు ధరించి నాగ దేవత వద్దకు చేరుకొని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు, నాగదేవతను పూజించి పుట్ట బంగారం తీసుకువచ్చి పాలలో కలిపి ఆడపడుచులు తన తల్లి తండ్రి తో పాటు అన్న తమ్ముళ్ల కళ్ళు కడిగితే వారి ఆరోగ్యం బాగుంటుందనిహాౌఆయనహాౌఅన్నారు.

# సాయం చేసి ప్రాణం కాపాడండి....



**-అవన్న హాన్తం కోనం మాజీ నర్పంచ్ కుటుంబం ఎదురుచూపు...**

**శంకరపట్నం:జూలై28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి లివర్ (హెపటైటిస్- సమస్యతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పిన్ రెడ్డి వసంత-నరసింహారెడ్డి దంపతుల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి లివర్ సమస్యతో బాధపడుతున్నాడు.వైద్యం కోసం పది లక్షల రూపాయలు అవసరమవుతుండగా అంత పెద్ద మొత్తంలో బరించలేని స్థితిలో మాజీ సర్పంచ్ కుటుంబం ఉంది.దాతలు ముందుకు వచ్చి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.దాతలు ఫోన్ పే,గూగుల్ పే 9949042639 కి సహాయం అందించాలనిహాౌకోరుతున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ , జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎం.ఏ అంజత్ పాషా అన్నయ్య ఎం.ఏ. రహ్మత్ మరణించగాభగవంత రావు నగర్ లో అకస్మాత్తుగా మరణించిన పబ్బ అఖిల (30) కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఎస్కే.పర్వేజ్, ఉమర్,రఫీ, షాహేద్, బియాబాని,అసద్, పెద్ది రాజు, పరశురామ్,సాయి, విజయ్హాౌయాదవ్హాౌతదితరులు.

## అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సత్యం



**కొడిమ్యాల:జులై 29 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ చొరవతో అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండల కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ సంఘ భవనాన్ని 10 రోజుల క్రితం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు సందర్శించి త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామన్న మాట ప్రకారం డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఐదు లక్షలు, ఎస్ డి ఎఫ్ నుండి 4.50 లక్షలు మొత్తం 9.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రొసిడింగ్ పత్రాన్ని కలెక్టర్ గారి చేతుల మీదుగా అంబేద్కర్ సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసినందుకు గౌరవ చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డా.మేడిపల్లి సత్యం గారికి మరియు చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ గారికి అంబేద్కర్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,లింగాల అజయ్, నేరెళ్ల మోహన్,పర్లపెల్లి శ్రావణ్,లింగంపెల్లి మహేష్,కట్ల చిరంజీవి, కల్లెపెల్లి మోహన్, కొత్తూరి శంకర్, చిలుముల శ్రీనివాస్,లింగాల అజయ్ు అక్కెనపెల్లి సురేష్ ,కుల సంఘం నాయకులు,యువకులుహాౌపాల్గొన్నారు

# పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాత...



ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

# దొంగలుగా మారిన ప్రేమజంట...

మొదటి పేజీ తరువాత...

వీళ్లు మామూలోళ్లు కాదు.. దొంగలుగా మారిన ప్రేమజంట.. అని పోలీసులు వెల్లడించారు. చెడు వ్యసనాలకి బానిసైన ఓ ప్రేమ జంట సులువుగా డబ్బులు సంపాదించడం కోసం కలిసి దొంగతనాలు చేయడం ప్రారంభించారు.. ఈ దొంగలిద్దరూ కలిసి బెజవాడలో చేసిన వరుస దొంగతనాలు కలకలం రేపుతున్నాయి.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ఇంటి యజమాని తన గేటుకు కట్టేసిన కుక్కపిల్ల పోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. సీసీ కెమెరాలో జరిగిందంతా చూసి దొంగలు ప్రేమికులను తెలిసి పోలీసులే కంగుతిన్నారు.. విజయవాడ పడమట న్యూ ఆర్టీసీ కాలనీ చెందిన ఓ ఇంట్లో అర్ధరాత్రి దొంగలు పడి బీరువాతాళాలు పగలగొట్టి 250 గ్రాములు బంగారంతో పాటు నగదును దోచుకెళ్ళారు. దొంగలు దోచుకున్నట్లు గుర్తించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో రంగంలోకి దిగిన పోలీసులు చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఉదయం రెక్కి నిర్వహించిన ప్రేమ జంట అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. అయితే.. బంగారం, నగదు చోరీ చేసిన దొంగలే దానికి ముందు రోజు మరో ఇంట్లో కుక్కపిల్ల పోయిందని ఫిర్యాదు చేసిన యజమాని కుక్కను దొంగిలించినట్లు కూడా గుర్తించారు. రెండిళ్లలో ఇంట్లో అందరూ ఉండగానే దొంగతనానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ కిలాడి ప్రేమ జంట పక్కా ప్లాన్ వేసి పథకం ప్రకారం అర్ధరాత్రి చోరీలు చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుల పేరెంట్స్ వద్ద దోచుకున్న సొమ్మును రికవరీ చేసి పరారీలో ఉన్న ప్రేమ జంట కోసం వెతుకుతున్నట్లు పోలీసులు తెలిపారు

## మహోదయ పాఠశాలలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు..




**వేములవాడ , జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

చందుర్తి మండలం లోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కరస్పాండెంట్ మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమి అంటారు. ఇది హిందువులు జరుపుకునే సాంప్రదాయమైన పండగ అన్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న పుట్టలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవు పాలు, పువ్వులు, గోధుమల తో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మంగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పాహిమ, మున్నిర, విద్యార్థులు తదితరులుహాౌపాల్గొన్నారు.

## రైతులకు కనీసం యూరియా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం




**-గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి...**

**గజ్వేల్ జూలై 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డులో ఉన్న తెలంగాణ ఆగ్రోస్ రైతు కేంద్రాన్ని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి సందర్శించారు రైతులు తమ బాధలను వంటేరు ప్రతాప్ రెడ్డి తెలుపుతూ తమకు యూరియా దొరకడం లేదని ఇవ్వడంలేదని రైతులు వంటేరు ప్రతాప్ రెడ్డి వద్ద విన్నవించుకొని ఆవేదన వ్యక్తం చేశారు అబద్దాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ రైతులకు యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన దుస్థితిని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వంతీసుకొచ్చిందన్నారు రైతు వ్యతిరేకంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు వెంటనే గజ్వేల్ నియోజకవర్గం లోని రైతాంగానికి రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందుబాటులోకి తీసుకువచ్చి రైతాంగానికి అందజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాధసు శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి , కౌన్సిలర్ గుంటూకు రాజు, మరికంటి కనకయ్య, మల్లేశం, శ్రీధర్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, భూపాల్ రెడ్డి,పాల రమేష్ గౌడ్, హనుమంత్ రెడ్డి, అహ్మద్, స్వామి చారి తదితరులుహాౌపాల్గొన్నారు

# మన వార్త ఎఫెక్ట్



**-అల్వాల్ సాయిబాబా నగర్ డ్రైనేజ్ నమన్యపై వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి...**

**మల్కాజ్గిరి జిల్లా జూలై 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

నిన్న మన వార్త పత్రికలో ప్రచురితమైన రోడ్డుపై డ్రైనేజ్ నీళ్లు సమస్యతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అనే కథనానికి జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించారు.అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133వ డివిజన్ సాయిబాబా నగర్ నుండి లయోలా కాలేజ్ దారిపై గత పది రోజులుగా డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతూ రోడ్డంతా వ్యాపిస్తుండగా, విద్యార్థులు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.మన వార్తలో సమస్య వెలుగులోకి రావడంతో, జిహెచ్ఎంసి సిబ్బంది ఈ ఉదయం ప్రాంతాన్ని సందర్శించి, డ్రైనేజ్ పైపులలోని అడ్డంకులను తొలగించే పనులను అత్యవసరంగా ప్రారంభించారు."మా సమస్యను మన వార్త ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు ధన్యవాదాలు. ఇప్పుడు అయినా మాకు ఊరట లభించింది" అనిహాౌపేర్కొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**–మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ....**

**మల్కాజ్గిరి జిల్లా జూలై 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ మండల రెవిన్యూ కార్యాలయంలో ఈరోజు ఘనంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, స్థానిక కార్పొరేటర్లు మరియు ఎమ్మార్వో తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అల్వాల్ మండల పరిధిలోని 64 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయబడినాయి. కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, జేఏసీ నాయకులు వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, చిన్న యాదవ్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, శరణ్ గిరి, సురేష్, హేమంత్ పటేల్, రమేష్, అరుణ్ రావు, ప్రశాంత్ రెడ్డి, పవన్ రేవంత్ రెడ్డి, అరవింద్, సురేష్, జావేద్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, శోభ, సులోచన తదితరులుహొపాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన...



**జమ్మికుంట, జులై 29( మన వార్త ప్రతినిధి):** సేంద్రియ వ్యవసాయంలో బోర్డో మిశ్రమం ఎలా ఉపయోగపడుతుందో రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం జమ్మికుంట మండల కేంద్రంలోని మోత్కులగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు గాడి సౌజన్య, జిల్లెల స్రవంతి, నెవురి సంజన, ద్యాసని స్పందన, కందుల శివానిలు ఈ కార్యక్రమంలో రైతులకు విశదీకరంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోర్డో మిశ్రమం అనేది ఒక ప్రాచీనమైన, ప్రభావవంతమైన శిలీంధ్రనాశక మందంగా వ్యవసాయంలో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా పండ్ల తోటలు, కూరగాయలు మరియు పంటలను రక్షించడంలో రైతులకు ఎంతో సహాయపడుతుందని, ద్రాక్ష, మామిడి, నిమ్మ, టమాట, మిరప వంటి పంటలపై వచ్చే శిలీంధ్ర మరియు బ్యాక్టీరియా వ్యాధులను నివారించేందుకు వాడతారన్నారు. మొక్కలపై రక్షణ పొరలా ఏర్పడి వ్యాధుల ప్రభావాన్ని తగ్గిస్తుందన్నారు. సేంద్ర వ్యవసాయానికి అనుకూలంగా ఉండి, పర్యావరణానికి హాని కలిగించదని వారు వివరించారు. ఈ మిశ్రమం తయారీ 1:1:100 నిష్పత్తిలో ఉపయోగించాలని, త్రమ సల్ఫేట్ (కాపర్ సల్ఫేట్) ఒక కిలో, చున్నం (స్లేక్డ్ లైమ్) ఒక కిలో, నీరు 100 లీటర్లు మిశ్రమంగా చేసి ఉపయగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులుహొపాల్గొన్నారు.

## మున్నూరు కాపులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలి..



**మర్రి అవినాష్...**

**–లి మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,,పట్టణ అధ్యక్షు లకు ఘన సన్మానం...**

**జమ్మికుంట, జులై 29( మన వార్త ప్రతినిధి):** మున్నూరు కాపులు ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్ అన్నారు. మంగళవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ ల ను మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో మున్నూరు కాపులు అందరు ఐక్యం కావాల్సిన అవసరమెంతైన ఉన్నదని రాజకీయంగా,ఆర్థికంగా,అందరం ఎదుగాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య, ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు. మున్నూరు కాపుల ఐక్యత కొరకు పాటు పడతామన్నారు . మున్నూరు కాపుల ను ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు.మున్నూరు కాపులను చైతన్యపరిచి ,రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా కుల బాంధవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కుల ప్రాతిపదికను సంఖ్యాపరంగా మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వారన్నారు. తప్పకుండా మున్నూరుకాపు సోదరులు పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. సన్మానం చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సన్మిత్ర సంక్షేమ సంఘము సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏ బూసి శ్రీనివాస్ (విద్యోదయ), వేల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులుహొపాల్గొన్నారు.

## నాగదేవతకు ఘనమైన పూజలు



**మల్యాల, జులై 29(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పోచమ్మ ఆలయంలో ఉన్న జంట నాగుల విగ్రహానికి భక్తులు పాలాభిషేకం చేసి, నవధాన్యాలను నైవేద్యంగా సమర్పించారు. నాగదేవతలకు పూజలు చేయడం ద్వారా తమ దోషాలు తొలగిపోయి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉంటారని ఈ సందర్భంగా భక్తులుహొపేర్కొన్నారు.

## సినారే జయంతి వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ , జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)** తెలంగాణ జాతికి గర్వకారణం,తెలుగు కవిత్వానికి కీర్తితోరణం కవి, రచయిత, విద్యావేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, తెలుగు సాహితీ దిగ్గజం స్వర్గీయ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం కమాన్ వద్దగల అఖిల భారత రెడ్డి సంఘం భవనంలో ప్రతిష్టించిన సినారె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం వేములవాడ కన్వీనర్ వెంకట్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, తీపిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరి రెడ్డి తదితరులుహొపాల్గొన్నారు.

## పట్టణంలో వీధి కుక్కలు, పందులు స్వైర విహారం



**–భయాందోళనలో ప్రజలు...**

**–చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ వినతి...**

**జహీరాబాద్, జులై 29 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో వీధి కుక్కల, పందుల స్వైర విహారం తో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని తాజా మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ అన్నారు. వీధి కుక్కల తో, పందుల తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని వివరిస్తూ, తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం జహీరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి అయిన ఆర్డీఓ రాంరెడ్డి కి నామా రవికిరణ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి, సందీప్ రాజ్, జహీర్, అజయ్ స్వామి, అల్లాడి వరుణ్ లు కలిసి వినతి పత్రం ఇచ్చారు. రోజు రోజుకు పెరుగుతున్న వీధి కుక్కల, పందుల బెడద ప్రజలకు తీవ్ర సమస్యగా మారిందని, ఇటీవల వీధి కుక్కలు పలు కాలనీలలో పిల్లలపై దాడి చేసి హయపరిచాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఏర్పడి పట్టణం లోని పలు కాలనీలలో స్వైర విహారం చేస్తున్నాయని, కొన్ని ప్రదేశాలలో ప్రజలు వీధి కుక్కల భయంతో బయటకు వెళ్లడానికి భయపడే పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. పలువురు ప్రైవేటు వ్యక్తులు పందులను తీసుకు వచ్చి కాలనీలలో వదిలేశారని, వీటి వల్ల పలువురు చిన్నారులకు, పెద్దలకు వ్యాధులు సోకుతున్నాయని, పందులు కూడా వీధులలో ఆడుకుంటున్న చిన్న పిల్లలపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పురపాలక సంఘం అధికారులకు ఎన్నిసార్లు విన్న వించినా ఇట్టి సమస్యపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పట్టణ ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని వీధి కుక్కల నుండి, పందుల నుండి పట్టణ ప్రజలను కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కు నామా రవికిరణ్ విజ్ఞప్తిహొచేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్ పై విరుచుకుపడ్డ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**నార్సింగి జూలై 29**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని, అభివృద్ధిని చూసి ఊర్వలేకనే కాంగ్రెస్ పై అసత్యపు ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఘాటుగా విమర్శలు చేశారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండకు వెళ్తున్న క్రమంలో మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివనూర్ లోని ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ లో విశ్రాంతి తీసుకున్న మంత్రి సీతక్క స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిలు దొందు దొందేనని మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టారన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో బీజేపీతో కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా సాధించిక పోవడం సిగ్గుచేటని, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ కు గుండు సున్నా వచ్చిందని. దీనికి కారణం బిజెపికి బిఆర్ఎస్ పార్టీ అమ్ముడుపోయి ఒక్క సీటు కూడా సాధించకపోవడమే నిదర్శనం అని మంత్రి సీతక్క విమర్శించారు. సీఎం రమేష్ కేటీఆర్ తనతో మాట్లాడిన విషయాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటుంటే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ కు ఆమె సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ అబద్ధాల మీద ఆధారపడి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షంగా అభివృద్ధికి సహకరించాలని అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. దేశంలోనే పాడి పంటలు పండించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకుల కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వర్షాలు లేవని వరదలు వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే వర్షాలు రావడంలేదని గగ్గోలు పెట్టడం ఎంతవరకు సమంజసమని వర్షాలు లేవని వరదలు వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధికి సహకరించాలని అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని ఆమె హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా కొద్ది రోజుల్లోనే నిజం తెలుస్తుంది అన్నారు. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడతారనేది సీఎం రమేష్ మాటల్లోనే చూసామన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో వచ్చిన ఓటింగ్ శాతాన్ని ఎంపీ ఎన్నికల్లో ఎందుకు నిరూపించ లేకపోయారని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, గణేష్, కార్యకర్తలు తదితరులుహొపాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**– ఇన్చార్జి ప్రణవ్ బాబు...**

**జమ్మికుంట, జులై 29( మన వార్త ప్రతినిధి):** పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.నియోజకవర్గపరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు రూ. 51,14,000విలువ చేసే చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని,చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు.ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు.ప్రజా సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని,ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు,మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,దేవస్థాన చైర్మెన్ లు సీనియర్ నాయకులు,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నాయకులు,కార్యకర్తలుహొపాల్గొన్నారు

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**–యాదమ్మనగర్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం...**

**మల్కాజిగిరి జిల్లా జూలై 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు యాదమ్మ నగర్‌లో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ , జిల్లా సభ్యులు శరణగిరి ఆధ్వర్యం వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న బస్తీవాసులు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా,కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయడం.ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణం.తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు.యుజిడి రీమోడలింగ్ పనులు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, ఎంఆర్ఓ రాములు,డిప్యూటీ ఎంఆర్ఓ,ఎస్ఐ మల్లేశ్, సివిల్ సప్లై అధికారి దినేష్,ఏ ఎస్ డి ఓ , ఆర్ ఐ.రమ్యశ్రీ, బస్తీవాసులు మరియు తదితరులుహౌపాల్గొన్నారు.

## రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపునిండా పెట్టాలి....



**–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**–స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాన భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈరోజు పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని , వారందరికీ సరిపోను భోజనం వంట చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బందిహౌపాల్గొన్నారు.

## అంబేడ్కర్ నగర్‌లో నాగుల పంచమి వేడుకలు



**మల్కాజిగిరి జిల్లా జూలై 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ సర్కిల్లోని అంబేడ్కర్ నగర్‌లో నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ పూజలను అమృత ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పూజల్లో పాల్గొని, స్థానికులతో కలిసి నాగదేవతలను దర్శించుకున్నారు.బస్తీవాసులు కుటుంబ సమేతంగా హాజరై, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థనలు చేశారు. పండుగ వాతావరణంలో భక్తులు ఆధ్యాత్మికతతోహౌమునిగిపోయారు.

## సెల్లార్‌లో తరగతులు సెయింట్ మైకేల్స్ కిడ్స్ స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన




**మల్కాజ్గిరి జిల్లా జూలై 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని సెయింట్ మైకేల్స్ కిడ్స్ స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. పాఠశాలలో తరగతుల ను సెల్లార్‌లో నిర్వహించడంపై వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ,చిన్నపిల్లలను సురక్షితమైన వాతావరణంలో చదివించాలని ఆశించాం. కానీ సెల్లార్‌లోక్లాసులు నిర్వహించడం వల్ల పెయింట్ వాసన రావడంతో ఆక్సిజన్ లోపం, వెలుతురు కొరత, ఎప్పుడైనా అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం ఉంది. పిల్లల ఆరోగ్య భద్రతకు ఇది విరుద్ధం అని అన్నారు.ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు వెంటనే స్పందించాలని కోరుతూ తల్లిదండ్రులు నినాదాలు చేశారు. స్కూల్ యాజమాన్యం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.చిన్నారుల భవిష్యత్తు, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం అంగీకారమే కాదు. విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలిహౌడిమాండ్‌హౌచేశారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



**తలకొండపల్లి.జులై 29 మన వార్తా ప్రతినిధి**

తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇశ్రాయపల్లి గ్రామంలో నిన్న సాయంత్రం బరిగెల వెంకటమ్మ చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా మూడువేల రూపాయలు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మరియు కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహయం చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు శ్రీశైలం, కశి రెడ్డి ప్రకాష్ రెడ్డి, సాయికిరణ్, శ్రీశైలం,మహేష్, బాలకృష్ణ జంగయ్య తదితరులుహౌపాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా




**– వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు– సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం....**

**–బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం...**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (మన వార్త ప్రతినిధి)**

కొత్తగూడెం జులై 29( ) : ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రధాన్యత కల్పించామని, మహాసభ వేదికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాథన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టిసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలాని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్టి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులుహౌపాల్గొన్నారు.

## ఆహా బెండ పది అడుగులు పెరిగిన బెండ చెట్టు



**కొడిమ్యాల: జులై 29( మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ )** జగిత్యా,ల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోనీ ఉపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఇంటి ముందర పెట్టిన బెండ చెట్లు దాదాపు పది అడుగులు ఎత్తు పెరిగి చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. ఇంటికి వచ్చిన ప్రజలు బెండ చెట్టును చూసి ఆశ్చర్యపోతున్నారు. బెండకాయలు కూడా చాలా కాస్తున్నాయని ఏనుగు ఆదిరెడ్డిహౌతెలిపారు.

## పిడుగుపాటుకు 13 మేకలు మృతి చెందిన




**–కేసుపాక శ్రీను కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం చెల్లిం చాలి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (మన వార్తా ప్రతినిధి)**

సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ ఎం ఆర్ ఓకృష్ణ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీర్ల రమేష్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన పిడుగు పాటు కు 13 మేకలు చనిపోవడంతో ఎస్సీ కాలనీకి చెందిన దళిత కుటుంబానికి చెందిన కేసుపాక శ్రీను గత 30 సంవత్సరాలుగా మేకల కాపరులుగా జీవనం కొనసాగిస్తున్నారు. ఆ రోజున కూత వేటు దూరంలో పిడుగు పడి అక్కడికక్కడే 13 మేకలు మృతి చెందాయి. వారి యొక్క జీవనాధారం మేకల పెంపకం. మేకల కాపరులుగా ఉన్నవారు వారి జీవన ఆధారమైన మేకలు చనిపోవడంతో వారి బ్రతుకు కష్టంగా మారుతుందని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఐదు లక్షల నష్టపరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాత్రాల తిరుపతిరావు, బచ్చలికూర శ్రీను, గండమల భాస్కర్, చిత్తారి రాజా, తదితరులుహౌపాల్గొన్నారు.

## గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాలు...



**–శోభాయమానంగా స్వర్ణగిరీశున్నీ నిత్య కళ్యాణోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రోజు గరుడ పంచమిని పురస్కరించు కొని గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 లకు స్వామి వారికి మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరు వీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. సాయంత్రం 7:30 లకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలుహౌతెలిపారు.

## రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి..



**-లి ప్రైమరీ హెల్త్ సెంటర్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి.** ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని , ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ.హెచ్.సీ ని సందర్శించి ఓపీ , రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్ , ఇన్ పేషంట్ వార్డు , వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు , విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు , వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్.ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులుహాపాల్గొన్నారు.

## పారిశుద్ధనిర్వహణపై సూచనలు సలహాలు ఇచ్చిన కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్



**జులై 29 మన వార్త ప్రతినిధి.** కల్వకుర్తి పురపాలక సంఘం కార్యాలయంలో పుర సిబ్బందితో పుర కమిషనర్ రివ్యూసమావేశంనిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశము నందు పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై తగు సూచనలు చేయడం జరిగింది. పట్టణమును పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాలువలను డిసిల్టేషన్ చేయించాలని, మెయిన్ రోడ్లను ఎప్పటికప్పుడు సుభ్రపరచాలని తగు సూచనలు చేయడం జరిగింది.వర్షాకాలం సందర్భంగా పట్టణంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయడం జరిగింది.పట్టణ పరిధిలో ఎక్కడైనా నీటి నిల్వ ఉంటే అక్కడ దోమల లార్వా పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది.ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని మరియు మంచినీటి సరఫరా పైపు లైన్లు రిపేర్లు వెంటనే చేయించాలని, అదేవిధంగా పట్టణ పరిధిలో వీధి దీపాల నిర్వహణపై మరియు ఎక్కడైనా విధి దీపాలు వెలగకపోతే వెంటనే మరమ్మత్తులు చేయించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారుల వివరాలు జియో టాకింగ్ చేయాలని వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీహాచేయడంహాజరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని లోక్ సభలో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ జూలై 29(మనవార్త ప్రతినిధి):**పిఎం ఈ డ్రైవ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి 2,800 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు ప్రతిపాదనను ఆమోదించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ ప్రశ్నించారు.ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణతో పాటు, తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తినిస్తాయని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ స్పందిస్తూ, ప్రామాణిక జిసిసి మోడల్‌ను మాత్రమే కేంద్రం ఆమోదిస్తోందని తెలిపారు.రాష్ట్రం సూచించిన హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం పథకంలో లేనందున,ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.ఈ సందర్భంగాఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ.రాష్ట్రం తరపున మరిన్ని అంశాలు లేవనెత్తుతూ కేంద్రం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విధానాల్లో మార్పులు చేయాలని అభ్యర్థించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం తరపున 2,800 ఎలక్ట్రిక్ బస్సుల ప్రతిపాదన కోరారు. హైబ్రిడ్ జిసిసి మోడల్ ద్వారా ఉపాధికి మద్దతు కల్పించాలన్నారు.సీఇసీఎల్ ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్నిహాకోరారు.

## నార్సింగ్ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద క్యూ కట్టిన పెన్షన్ దారులు




**నార్సింగి జులై 29 ( మన వార్త ప్రతినిధి నరేందర్):** ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పెన్షన్ తీసుకోవాలంటే వేలిముద్ర రాకపోవడంతో పెన్షన్ దారులు నెలాఖరు వరకు పెన్షన్ కోసం వేచి చూసేవారు. ప్రభుత్వం పెన్షన్ దార్ల ముఖ చిత్రం స్కాన్ ద్వారా పెన్షన్లను అందజేయడంతో పోస్ట్ ఆఫీస్ ల వద్ద పెన్షన్ దారులు బారులు తీరారు. మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో మంగళవారం పెన్షన్ డబ్బులు తీసుకోవడం కోసం పెన్షన్ దారులు భారీ వరసలో నిలబడ్డారు వేలిముద్రలు రానీ పెన్షన్ దారులు. నెల ఆఖరిలో వచ్చి పంచాయతీ కార్యదర్శి ద్వారా పెన్షన్ డబ్బులు తీసుకునేవారు. ఎప్పుడు పోస్ట్ ఆఫీస్ ముఖం చూడని వారు నేడు పెన్షన్ డబ్బుల కోసం నిలబడ్డారు, ఇటీవల ప్రభుత్వం పెన్షన్ దారుల ముఖాన్నీ స్కానింగ్ వారికి పెన్షన్ డబ్బులు అందించడంతో పోస్ట్ ఆఫీస్ ల వద్ద పెన్షన్ దారులు ఉదయం నుండి వరుసలో నిలబడ్డారు. ప్రతి గ్రామంలో నెలాఖరులో గ్రామపంచాయతీ కార్యదర్శి వేలిముద్ర ద్వారా డబ్బు తీసుకొని వేలిముద్రలు రానీ పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు అందించే వారు. కానీ ముఖ చిత్రం స్కానింగ్ చేసి డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో వేలిముద్రం రానీ పెన్షన్ దారులు సైతం క్యూలో నిలబడి తమ పెన్షన్ డబ్బులు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ అవకాశం కల్పించడంతో వేలిముద్ర రాణి పెన్షన్ లబ్ధిదారులు ఎంతగానో సంతోషిస్తున్నారు,

## ఆగస్టు 3 న దివ్యాంగుల ఆసరా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ



**గజ్వేల్ జూలై 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

**- సన్నాహక సభకు ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కి ఆహ్వానం**

**- దివ్యాంగులు, ఆసరా చేయూత పెన్షన్ దారుల పెద్ద ఎత్తున రావాలి....**

**- విహెచ్పిఎస్, టిజిడిజెఎసి,ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు...**

గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 3 న నిర్వహించే దివ్యాంగుల ఆసరా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నీ విహెచ్పిఎస్, టీజీడిజెఏసి నాయకులు, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉబ్బాని ఆంజనేయులు మాదిగ, టిజిడిజెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులు, ఆసర చేయూత పెన్షన్ దారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగులకు 4016 పెన్షన్ ను 6016 కు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, చేనేత, గీత కార్మికులకు 2016 పెన్షన్ ను 4016 కు అధికారంలోకి రాగానే పెంచుతానని చెప్పి ఇంతవరకు పెంచకపోవడంతో దివ్యాంగుల ఆత్మబంధువుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 3న గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారులు గజ్వేల్ పట్టణంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను ఉదయం 10 గంటలకు గజ్వేల్ తూప్రాన్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్ శోభ గార్డెన్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సన్నాహక సభ కు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది. కాబట్టి దివ్యాంగులు ఆసరా చేయూత పెన్షన్ దారులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మైసా రాములు మాదిగ, జగదేవ్పూర్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు మాదిగ, మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం వెంకటేష్ మాదిగ, టిజిడిజెఎసి, విహెచ్పిఎస్ నాయకులుహాపాల్గొన్నారు

## రాకేష్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ యూత్ నాయకులు



**భీమారం జూలై 29(మనవార్త ప్రతినిధి):**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిని 55 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డికి యూత్ నాయకులు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. రాకేష్ రెడ్డి ని కలిసిన వారిలో జిల్లా యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, జక్కుల శాంతన్ యాదవ్, గుగులోతు కళ్యాణ్ నాయక్, కావాటి శ్రీ చరణ్, బూర రోషన్ గౌడ్, జెల్ల రాజు తదితరులుహాఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా జూలై 29(మనవార్త ప్రతినిధి):**పరకాల పట్టణంలో పలువురు లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి లబ్ధిదారులు,అధికారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ,తహసిల్దార్ విజయలక్ష్మి,పురపాలక కమిషనర్ సుష్మ, ఎంపీడీవో ఆంజనేయులు, ఇతర అధికారులుహాపాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా సినారె 94 వ జయంతి వేడుకలు శిథిలావస్థలో ఉన్న సినారె కళాభవన్ పునర్నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: కళాతపస్వి యెల్ల పోశెట్టి..




**వేములవాడ జూలై 29 ( మన వార్త ప్రతినిధి )** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ప్రముఖ కవి, రచయిత, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సి. నారాయణ రెడ్డి 94వ జయంతిని మంగళవారం వేములవాడలో ఘనంగా నిర్వహించారు. నృత్యకళా నికేతన్ సేవా సంస్థ, సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ం కళాకారుల విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన రాసిన ఎన్నో అద్భుతమైన సినీ గీతాలను కళాకారులు ఆలపించారు. అనంతరం యెల్ల పోశెట్టి కేక్ కట్ చేసి మిఠాయిలను కళాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యెల్ల పోశెట్టి, "హన్మాజీపేట ముద్దుబిడ్డ డాక్టర్ సినారె కేవలం సాహిత్యంలోనే కాదు, సాంస్కృతిక రంగంలోనూ అపార ముద్ర వేసిన గొప్ప వ్యక్తి. ఆయన ఎంపీ నిధులతో నిర్మించిన వేములవాడ కళాభవన్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరగడం లేదు. సినారె కలలను నిజం చేయాలంటే కళాభవన్‌లో నిత్యం ఆటలు, పాటలు, నాటికలు, నృత్యాలు జరుగాల్సిన అవసరం ఉంది," అన్నారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కళాభవన్ పునరుద్ధరణకు ప్రత్యేక చొరవ చూపించాలని, ఈ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కళాకారుల తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, కళాకారులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య, మిద్దె వినీత్, దొంగరి లక్ష్మీరాజ్యం, పుల్కం లచ్చయ్య, కాసారం లక్ష్మణ్, మామిళ్ళ సత్తయ్య, ఎర్ర రవిరాజు, డి. లక్ష్మణ్ తదితరులుహాపాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**గజ్వేల్ జూలై 29( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలోమంగళవారం నాగుల పంచమి సందర్భంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున భక్తులు ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి పుట్టలో పాలు పోసి నాగదేవతను పూజించిన మహిళలు పండ్లు , పువ్వులు పసుపు కుంకుమ వేసి మంగళ హారతితలు ఇచ్చి నైవేద్యం సమర్పించి నాగదేవత మొక్కులు చెల్లించుకుంటున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నాగ దేవతకు పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసం అని అన్నారు నాగుల పంచమి సందర్భంగా ఆ నాగదేవత ఆశీస్సులు అందరిపై ప్రసరించాలని, వారి కృపతో అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకుంటూ చెరువులు వాగులు కుంటలు నీటితోనుండి పంటలు బాగా పండాలనిహాభక్తులుహాకోరారు

# రోడ్డును తవ్వారు-వేయడం మరిచారు..



**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిలిచిన రోడ్డు నిర్మాణం పనులు...**

**ఇల్లంతకుంట జులై 29 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వంతడుపుల బై పాస్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఒకవైపు సీసీ నిర్మాణం దాదాపు పూర్తి చేశారు. మరోవైపు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రోడ్డును తవ్వి 20 రోజులు గడిచినా కూడా సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టటం లేదు. ఆ సదరు కాంట్రాక్టర్ మాత్రం అక్కడ ఉన్న వైన్స్ ముందు రోడ్డును తవ్వకుండా వైన్స్ యజమానులకు అనుకూలంగా ఉండటంలో మతలబు ఏంటో అని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఆ ఏరియాలో ఉన్న వ్యాపారస్తులకు, ప్రజలకు, వాహనదారులకు చాలా ఇబ్బంది అవుతుంది ఎంత చెప్పినా కూడా వినకుండా ఇదిగో చేస్తాం, అదిగో చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు. రోడ్డును తవ్విన గుంతల్లో డ్రైనేజి నీళ్లు నిలిచి దుర్వాసన వచ్చి, దోమలు వృద్ధి చెందుతున్నా కూడా సదరు కాంట్రాక్టర్ కాని, అధికారులు కాని స్పందించటం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారస్తులుహాకోరుతున్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలి



**-ఏ.ఐ.ఎఫ్.డి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున..**

వరంగల్ జూలై 29(మనవార్త ప్రతినిధి):ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో సర్వేలు నిర్వహించడం జరూగుతుంది. అందులో భాగంగా మంగళవారం వరంగల్ కృష్ణ కాలనీ హై స్కూల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్‌సావిత్రి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో ప్రభుత్వ విద్యా సంస్థ లు కొట్టుమిట్టాడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్. చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలబోయిన రాజు విద్యార్థులుహాపాల్గొన్నారు.

## నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి: ఎమ్మెల్యే బండారి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 29, మనవార్త**

ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు. హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట. రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము, వీ ఎస్ టీ కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని, బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై, పటేల్ కుంట చెరువు సుందరీ కరణ,అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడంహాజరిగిందన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేపు జరగాల్సిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాయిదా



**వేములవాడ జులై 29 ( మన వార్త ప్రతినిధి )**

మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేపు జరగవలసిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్ కమిటీ సభ్యులు గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్ లు మాట్లాడుతూ రేపు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మణ్ కు మరియు మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ద్వారా నిర్వహించుకోబోయే కార్యక్రమం అనివార్యా కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని మరియు మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎరెల్లి నారాయణ, ఎరెల్లి భాస్కర్, కోటగళ్ల మొండయ్య, కోటగళ్ళ అనిల్, నేదూరి నాగరాజు, నేదూరి శ్రీకాంత్, మహిళలు తదితరులుహాపాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, వాటిని సంరక్షించాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం, మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**వేములవాడ , జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు. ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్లివేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులుహాపాల్గొన్నారు.

# ఖాళీ కడుపుతో గ్లాసుడు లవంగం నీటిని తాగారంటే..!



రోజును తాజాదనంతో.. కొత్త శక్తితో.. ప్రారంభిస్తే రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. అలా రోజును ప్రారంభించడానికి, శరీరం – మనస్సు రెండింటినీ చురుగ్గా, శక్తివంతం చేసే ఆహారాలను ఉదయం సమయంలో తీసుకోవాలి. అటువంటి ఆరోగ్యకరమైన పోషకాలు అందించడంలో లవంగాలు ముందు వరుసలో ఉంటాయి. రోజును తాజాదనంతో.. కొత్త శక్తితో.. ప్రారంభిస్తే రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. అలా రోజును ప్రారంభించడానికి, శరీరం – మనస్సు రెండింటినీ చురుగ్గా, శక్తివంతం చేసే ఆహారాలను ఉదయం సమయంలో తీసుకోవాలి. అటువంటి ఆరోగ్యకరమైన పోషకాలు అందించడంలో లవంగాలు ముందు వరుసలో ఉంటాయి. లవంగాలు ప్రతి ఇంటి వంటగదిలో ఉంటాయి. లవంగాలు ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. ముఖ్యంగా లవంగాలు నానబెట్టిన నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలు నానబెట్టిన నీరు తాగడం జీర్ణవ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సంబంధించిన కార్యకలాపాలను సక్రియం చేస్తుంది. తద్వారా జీర్ణ ప్రక్రియను సులభతరం చేయడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో లవంగం నీరు తాగడం వల్ల అనేక జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలకు ఇది సహాయపడుతుంది. లవంగాలలోని సహజ యాంటీఆక్సిడెంట్లు శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రతి రాత్రి ఒక గ్లాసు నీటిలో ఏడు లవంగాలను వేసి నానబెట్టి మూతపెట్టాలి. ఉదయం ఆ లవంగాల నీటిని ఖాళీ కడుపుతో తాగాలి. కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ ఇంటి నివారణ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

## ధనుష్ హీరోగా ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్




భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం చాలా మందికి ఆదర్శం. "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన కలాం స్ఫూర్తిదాయక జీవితం ఆధారంగా బయోపిక్‌ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి 'కలాం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో ప్రముఖ నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ ప్రధాన పాత్రలో నటించనుండటం విశేషం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఇక ఈ రోజు ధనుష్ బర్త్ డే సందర్భంగా కలాం మూవీ నుండి ధనుష్‌కి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. అబ్దుల్ కలాం పాత్రని ధనుష్ పోషించిన విధానం రాబోయే సంవత్సరాలలో చర్చనీయాంశం అవుతుంది. త్వరలోనే కలాం మూవీ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ ప్రకటించారు. ఇప్పుడు ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ చిత్రానికి 'తానాజీ', 'ఆదిపురుష్' సినిమాలతో గుర్తింపు పొందిన ఓం రౌత్ దర్శకత్వం వహించనున్నారు.అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్టైన్మెంట్స్, టీ–సిరీస్ సంస్థలు కలిసి ఈ సినిమా నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి. నిర్మాతలుగా అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ వ్యవహరిస్తున్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఒక మహోన్నత ప్రయాణం త్వరలో ప్రారంభమవుతోంది. భారత మిస్సైల్ మ్యాన్ వెండితెరపైకి రాబోతున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓం రౌత్ గతంలో ప్రభాస్‌తో రూపొందించిన 'ఆదిపురుష్' సినిమా పెద్దగా సక్సెస్ కాకపోయినా, కలాం బయోపిక్‌తో మళ్లీ సీరియస్ సినిమా మేకింగ్‌కి సిద్ధమయ్యారు. ఆయన ఫిల్మోగ్రఫీ చూస్తే, ఎక్కువగా జీవిత చరిత్రలనే తెరకెక్కించారు. బాల గంగాధర్ తిలక్ బయోపిక్ గా 'లోకమాన్య', 'తానాజీ' కథతో హిస్టారికల్ మూవీ, శ్రీరాముడి స్టోరీతో 'ఆదిపురుష్' సినిమాలు రూపొందించారు. ఇప్పుడు కలాం బయోపిక్ బాధ్యతను భుజానికి ఎత్తుకోగా, ఈ సినిమాతో తన సత్తా చాటాలని కోరుకుంటున్నారు . రామేశ్వరంకి చెందిన కలాం నిరాడంబర కుటుంబం నుంచి వచ్చి ప్రతిష్టాత్మక సంస్థల్లో పని చేసి, దేశానికి అద్భుతమైన సేవలందించారు అబ్దుల్ కలాం. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, ఒక గొప్ప శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.

## శర్వానంద్ నారి నారి నడుమ మురారి

# రిలీజయ్యేది ఎప్పుడో..?



కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో శర్వా–36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.


# హాంకాంగ్ హెడ్‌కోచ్‌గా శ్రీలంక మాజీ ఓపెనర్..!



ఈ ఏడాది ఆసియా కప్ టోర్నీకి తొలిసారి అర్హత సాధించిన హాంకాంగ్ కీలక నిర్ణయం తీసుకుంది. మెగా టోర్నీలో పెద్ద జట్లకు షాకివ్వాలనుకున్న ఆ జట్టు ఉపఖండానికి చెందిన మాజీ క్రికెటర్‌ను హెడ్‌కోచ్‌ను నియమించుకుంది. శ్రీలంక మాజీ ఓపెనర్ కౌశల్ సిల్వా ను ప్రధాన కోచ్‌గా ఆ దేశ బోర్డు ఎంపిక చేసింది. పెద్ద ఈవెంట్‌తోనే సిల్వా కోచింగ్ జర్నీ మొదలుకానుంది. 'భవిష్యత్తులో హాంకాంగ్ క్రికెట్ పురోగతికి అంకింతభావం, ప్రతిభావంతులను రాటుదేల్చే నైపుణ్యం కలిగిన సిల్వా ఎంతో ఉపయోగపడతాడు. అతడి మార్గనిర్దేశనంలో మా జట్టు గొప్పగా ఆడుతుందనే నమ్మకం మాకుంది. అంతేకాదు మా దేశంలో క్రికెట్ వ్యాప్తి కూడా జరుగుతుందని అనుకుంటున్నాం' అని సోమవారం హాకాంగ్ క్రికెట్ చైర్‌పర్సన్ బుర్జి ష్రాఫ్ ఒక ప్రకటనలో తెలిపాడు. కోచింగ్ బాధ్యతలపై సిల్వా స్పందిస్తూ.. క్రమశిక్షణతో పాటు గెలవాలనే కసిని హాంకాంగ్ క్రికెటర్లకు అలవర్చడమే తన లక్ష్యమని చెప్పాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. అదే రోజు అఫ్గనిస్తాన్‌తో హాంకాంగ్ తలపడనుంది. టెస్టు ఓపెనర్‌గా శ్రీలంకకు శుభారంభాలు ఇచ్చిన కౌశల్ సిల్వా కుడి చేతివాటం బ్యాటర్. వికెట్ కీపర్ కూడా అయిన అతడు 2011 నుంచి 2018 మధ్య లంకకు ప్రాతినిధ్యం వహించాడు. తన కెరీర్లో కేవలం 39 టెస్టులు ఆడాడంతే. అనంతరం కోచ్‌గా అవతారమెత్తిన సిల్వా.. లకంతో పాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లకు మెలకువలు నేర్పించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఘనమైన రికార్డు కలిగిన సిల్వా.. 41 శతకాలతో 13,932 రన్స్ సాధించాడు.

# మెడిసిన్ చదవాలనుకున్నా..

## చదరంగం వైపు అడుగులు పడ్డాయిలా..!



ఫిడే మహిళల వరల్డ్ కప్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్ పేరు ప్రస్తుతం దేశమంతా మార్మోగిపోతోంది. 19 ఏళ్లకే భారత గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించిన దివ్య.. టీనేజ్ నుంచే సంచలన విజయాలకే కేరాఫ్. చిన్న వయసు నుంచే చదరంగంలో అబ్బురపరుస్తున్న తను ఇప్పుడు ఏకంగా వరల్డ్ ఛాంపిన్‌గా యావత్ దేశం గర్వపడేలా చేసింది. మనదేశం నుంచి 88వ గ్రాండ్‌మాస్టర్ ట్యాగ్ సొంతం చేసుకుంది. అందంతోనే కాదు.. ఆటతోనూ అందర్నీ ఫిదా చేస్తున్న ఈ యంగ్ బ్యూటీ విశేషాలివి.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ దివ్య సొంతూరు. ఆమె తల్లిదండ్రులు జితేంద్ర దేశ్‌ముఖ్, నమ్రతా దేశ్‌ముఖ్ ఇద్దరూ డాక్టర్లే. దాంతో.. పెద్దయ్యాక తను కూడా వైద్యురాలిగా స్థిరపడాలనకుంది దివ్య. అయితే.. తానొకటి తలిస్తే విధి మరొకటి తలచినట్టు అనుకోకుండా చదరంగం వైపు ఆమె అడుగులు పడ్డాయి. భవాన్స్ భగవాన్‌దాస్ పురోహిత్ విద్యా మందిర్‌లో దివ్య జీవితంలో టర్నింగ్ పాయింట్. అక్కడే ఆమె చెస్ మీద ఆసక్తి పెంచుకుంది. 'నేను అనుకోకుండా చెస్ ఆటను ఎంచుకున్నా. అప్పుడు నాకు నాలుగేళ్లు. మా సోదరి ఆర్య రోజూ బ్యాడ్మింటన్ క్లాస్‌లకు వెళ్లేది. ఒకరోజు అమ్మానాన్న నన్ను కూడా అక్కడికి తీసుకెళ్లారు. కానీ, నా ఎత్తు నెట్ వరకూ కూడా సరిపోలేదు. అదే భవనంలో చెస్ క్లాస్‌లు జరుగుతున్నాయి. దాంతో.. నన్ను కాసేపు అక్కడికి మా పేరంట్స్ తీసుకెళ్లడంతో ఆ ఆటనే నాకు సర్వస్వం అనుకున్నా. ఆ రోజు నుంచి చదరంగంతో ప్రేమలో పడిపోయాను. అమ్మానాన్న ప్రోత్సాహం కూడా నా అభిరుచికి సానబెట్టుకోవడంలో ఎంతో తోడ్పడింది' అని ఒకానొక సందర్భంలో దివ్య వెల్లడించింది.ఏడేళ్ల వయసులోనే.. : చిన్న వయసు నుంచే ప్రకంపనలు సృష్టించడం తన నైజంగా మార్చుకుంది దివ్య. ఏడేళ్ల వయసులోనే నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో విజయంతో అందరి దృష్టిలో పడింది దివ్య. 2021లో ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ టైటిల్ గెలుపొందిన ఆమె.. అదే ఏడాది ఇంటర్నేషనల్ మాస్టర్స్ విజేతగా నిలిచింది. అదే జోరు చూపిస్తూ.. 2022లో ఇండియన్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ కైవసం చేసుకున్న దివ్య.. బోర్డు ముందు ప్రశాంతంగా ఉంటూనే వ్యూహాత్మక ఆటతో ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నంలా మారింది. ఈ ఏడాది 'ఫిడే చెస్ ఒలింపియాడ్'లో భారత బృందం విజయంలో కీలక పాత్ర పోషించిందీ యంగ్‌స్టర్.ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో తన హవా కొనసాగించిన ఈ యువకెరటం ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో రెండుసార్లు ఛాంపియన్ కోనేరు హంపిని మట్టికరిపించింది దివ్య. రెండు డ్రాలు.. ఆపై ట్రై బ్రేకర్‌లో హంపిని ఓడించి .. భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు నెలకొల్పింది. మొత్తంగా మనదేశం నుంచి ఈ ఘనత సాధించిన నాలుగో మహిళగా గుర్తింపు తెచ్చుకుందీ అందాల యువరాణి. టోర్నమెంట్‌లు లేనప్పుడు ఇంటిపట్టునే ఉండడం తనకెంతో ఇష్టమంటుంది దివ్య. కొత్త ప్రదేశాల్లో విహరించడంతో పాటు చరిత్ర, సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు చదవడం తన హాబీలు.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com